


# ఆశల పల్లకి

రమణ రాకతో ఆ గ్రామం మరొక్కసారి ఉలిక్కిపడింది. "అయ్యా, రమణ మళ్ళీ వచ్చాడుట!" నాగమ్మ తండ్రితో మెల్లగా చెప్పింది.

అవునన్నట్లు తలూపాడు తండ్రి.

"ఇంకెవరున్నారు బాబూ ఇక్కడ ఆడోళ్ళు" విసురుగా అంది సీతమ్మ.

ఊరి పెద్ద మాత్రం హుషారుగానే వున్నాడు.

"ఏమిటి రమణ! చాలా రోజులుగా రావట్లేదు" అడిగాడు.

"ఏదో సమయం చాలక" తేలిగ్గా చెప్పాడు రమణ.

చింపిరి గుడ్డలతో, మట్టితో ఆడుకుంటూ పోట్లాడుకుంటూ గోలగా వున్నారు పిల్లలు వీధి మొదట్లో. ఎవ్వరికీ ఒకరిపై ఒకరికి సరిపడదు. ఎప్పుడూ పోట్లాటలే.

"ఛీ, చదూకుందామన్న ధ్యాసే లేదు పిల్లలకు" విసుక్కున్నాడు గ్రామ పెద్ద ప్రకాశం.

"అదిలించేందుకు ఆడ మనుషులు లేకపోయె. అమ్మ అదిలింపు లేకపోతే అంతే మరి!" నిట్టూరుస్తూ నిల్చున్నాడు రాఘవ. అక్కడ అంతా వ్యవసాయ కార్మికులే. అందరూ వ్యవసాయం మీద ఆధారపడ్డ బ్రతుకులు.

అదొక సముద్ర తీర ప్రాంత గ్రామం.

ఆ వూరు నుండి బయటకు వెళ్లి బాగుపడ్డవాడే గాని, ఆ వూళ్లో ఉపాధి మార్గాలు వెతుక్కునే వాళ్ళెవ్వరికీ బాగనేది లేదు.


ఎందుకంటే అక్కడొక్క వ్యవసాయం తప్ప, మరొక జీవనోపాధి లేదు గనుక.

అదీ ఈమధ్య ఒక పంటకి బొటాబొటి నీళ్ళందడంతో ఆ వ్యవసాయానికీ గడ్డుకాలమొచ్చింది. రాజకీయాల మధ్య నలిగిపోతున్న బక్క రైతులే ఎక్కువ. దాళ్వాకు నీరివ్వలేకపోవడంతో ఒక పంటతో సరిపెట్టుకోక తప్పట్లేదు.

గంపెడు సంసారం రెండు పూట్లా అన్నం తినాలంటే వేరే ఉపాధి వెతుక్కోవాల్సిన అవసరం అందరికి.

సరిగ్గా ఆ సమయంలోనే వచ్చాడు రమణ ఆ వూరికి. బయట వూళ్లల్లో, అందులోనూ టౌనులో పెద్ద పెద్ద ఉద్యోగస్తుల యింట్లో పనులకు పిల్లలు కావాలని చెప్పడంతో వీరయ్య కూతుర్ని మొదటగా ధైర్యంచేసి, రమణ చెప్పిన యింట్లో పనికి కుదిర్చాడు.

వాడవల్లి విజయలక్ష్మి



సంవత్సర జీతమంటూ వాళ్లిచ్చిన వెయ్యి రూపాయలు చూసి ఆనందపడిపోయారు వీరయ్య, భార్య. అప్పుడో మాటా ఇప్పుడో మాటగా పిల్ల గురించి కబుర్లు తెలియడంతో ధైర్యం వచ్చింది వీరయ్యకు. సంవత్సరానికి ఒకసారి వీరయ్యతో వేలిముద్రేయించుకుని వెయ్యి రూపాయలు చేతిలో పెట్టాడు పోస్టుమేన్ రెండుసార్లు, ఈ పద్ధతెంతో బాగుందని రమణ ద్వారా తమ పిల్లల్ని పొరుగూళ్లకు పంపి పనుల్లో పెట్టారు. అలా నాలుగైదు కుటుంబాలు ఆశతో తమ పిల్లల్ని పంపి కాస్తంత డబ్బు పోగేశారు. పదేళ్ళుగా మొదలయిన ఈ జీవన పోరాటానికి అంతే లేదు. వీరయ్య కూతుర్ని అప్పటి నుండి ఒకే ఒక్కసారి చూసుకున్నాడు.

ఒకసారి వేసవికాలంలో డబ్బు నిలవచేసుకుని చార్జీలు పెట్టుకుని టౌనుకెళ్తే ఆ యింట్లో

వాళ్లు ఎవ్వరు లేరు. అక్కడే పక్కవాళ్ళని అడిగితే వూరు నుండి వెళ్ళిపోయారని చెప్పాడు. తన కూతుర్ని కూడా తీసుకెళ్ళారా అన్న అనుమానం కలిగినా రమణ వాదనతో అణిగిపోయింది.

"పోనీలే, ఎక్కడో పల్లి మంచిగానే బ్రతుకుతుంది కదా! పెళ్ళీడొచ్చాక తెచ్చుకుందావులే, నాకూ వాళ్ళ 'అజ' లేదు. కనుక్కుని చెప్తా" ఇదే మాట అందరికి చెప్తూ వచ్చాడు. అడిగి, అడిగి పిల్లల రూపురేఖల్ని మర్చే పోతున్నారు.

నాలుగేళ్ళుగా రమణ మకాం ఇంచుమించు ఇక్కడికే మారిందా అన్నట్లుంది.

ఆరోజు ఉదయమే చేతిలో కొన్ని కాగితాలు పుచ్చుకుని వచ్చాడు రమణ ఆ గ్రామంలోకి.

గ్రామం పెద్ద దగ్గరికే నేరుగా వెళ్ళాడు.

"ఈ విషయం విన్నారా? మన ఆడవాళ్ళకి ఎంత డిమాండో, గల్ఫ్‌లో వున్న పెద్దవాళ్ల యిళ్ళల్లో పిల్లల్ని చూసేందుకు, నిదానంగా వుండే స్త్రీలు కావాలట. చదువులేకపోయినా ఫరవాలేదు. రాను పోను చార్జీలు, నెలకు ఐదువేల జీతం ఇస్తారుట" ఎంతో ఆసక్తిని కలిగిస్తూ చెప్పుకొచ్చాడు రమణ.

"నిజంగా ఐదు వేలే?" ఇంటి ఆడమనిషిని పరాయి దేశం పంపాలన్న బాధకంటే, రూపాయల విశ్వరూపమే విషయం విన్న వాళ్ళ కళ్లకు కనపడింది.

"ఏమిటి? మన యింటి ఆడవాళ్ళని అక్కడకు రానిత్తారా?" వెంకటాద్రి ప్రశ్నించాడు ఆశ్చర్యంగా మొహంపెట్టి.

"అదే కదా! రమణ చెప్తూంట" మరొకరి వత్తాసు.

అసలు, రమణ పరిచయం ఆ వూరికెలా జరిగిందంటే, పెద్దయ్యగారబ్బాయి నాగరాజు, రమణ కలిసి ఒకే బస్సులో నాలుగైదు గంటలు కలిసి ప్రయాణం చేశారు.

ఆ మాటా, ఈ మాటా కలుపుకోవడంతో నాగరాజుకి రమణతో స్నేహం కలిసింది. వ్యసనాలతో సతమతమవుతున్న నాగరాజు మైనర్ బాబు. ఏడవ తరగతి దాకా చదివిన నాగరాజు ఆ వూరికి ప్రత్యేక ఆకర్షణ, యుక్తవయస్సు వచ్చాక నాగరాజు అవసరాలు పెరిగాయి. అందుకే వూరి పెద్దగా తండ్రి దగ్గరకొచ్చే సమస్యల పరిష్కారం భుజానికెత్తుకుని తిరుగుతూంటాడు. అదీ, తనకు ఆదాయ మార్గాన్ని కల్పిస్తుంది అనుకుంటేనే! రమణతో కలిసి చేసిన ప్రయాణంలో రమణ మాటకారితనం నాగరాజుకి నచ్చింది.

స్వగతాలు పూర్తయ్యాక, వూరి సమస్యలను రమణ ముందుంచాడు. ఆ వూరి సమస్యలకు రమణ సూచించిన పరిష్కారం నాగరాజుకి బాగా నచ్చింది.

వూళ్ళో వాళ్లను తన దారిలోకి తెచ్చుకోవడం ఏమంత కష్టంకాదు అనిపించింది నాగరాజుకి. పైగా తన ఖర్చులకు రమణ నుంచి వాటా వస్తుంది.

అనుకున్నదే తడవుగా వ్యవహారంలోకి జొరబడ్డారు రమణ, నాగరాజు.

ఆ వూరునుండి ఎవర్నైనా పొరుగూరు పనిలోకి పంపాలంటే నాగరాజు వాట నిర్ణయమైంది.

నాగరాజు ప్రోత్సాహంతోనే రమణ అక్కడ అందరికి తలలో నాలుకైపోయాడు.

రమణ చెప్పిన మాటకు ఎదురు చెప్పక, చెప్పిందే నమ్మడం, నాల్గురూపాయలు తీసుకోవడం కన్న పిల్లల్ని రమణ వెంట పొరుగూరికి పంపడం, ఆ వూరి ప్రజలు అలవాటుగా చేస్తున్నారు. అంతా నమ్మకం మీదే ఆధారపడి జరిగే వ్యవహారమది.



ఇప్పటికింక ప్రస్తుత విషయానికివస్తే క్రొత్త విషయమే మరి. ఇప్పటిదాకా ఇంటినే అంటిపెట్టుకుని, కూలిపని వెళ్ళడం, పిల్లల్ని సాకడం, భర్తకు అన్నీ సమకూర్చడమే పరమావధిగా బ్రతుకుతున్న 'ఇంటి ఆడ మనుషులు' కూడా ఉపాధికి మార్గాలు అని రమణ కొత్తగా చూపించడం అందరికి ఆశ్చర్యానికి గురిచేసింది. రమణ వ్యక్తిత్వం విలువ అక్కడ ఇంకా పెరిగింది.

ఆ అమాయక జనాల్లో ఎన్నో సందేహాలు కూడా వున్నాయి. "మరి, మన ఆడోళ్ళు ఇమానాల మీద అక్కడకు ఎళ్ళగలరంటావా?" సందేహంతో సత్తెయ్య ప్రశ్న.

"అదే! నేనూ ఆలోచన చేస్తున్నా, ఇంట్లో పిల్లల్ని ఎవరు చూస్తారు. అక్కడ మన ఆడోళ్లకేమిటి రక్షణ?" వీరిగాడి సందేహాలు.

రమణకేసే అందరూ చూస్తున్నారు. రమణ చెప్పబోయే సమాధానంకోసం ఆసక్తి.

రమణ పేపర్లు ప్రక్కన పడేసి, సర్దుకుని కూర్చుని ప్రారంభించాడు.

"అస్సలు గల్ఫ్ అంటే ఏమిటి అనుకున్నారు. అక్కడ అంతా డిసిప్లిన్, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన శిక్షలు వుంటాయి. మగవారికి నాలుగైదు వివాహాలు చేసుకునేందుకు వీలు వుంది. నాలుగైదు పెళ్ళిళ్ళు, వాళ్లకి పిల్లలు. అందుకే పెద్ద కుటుంబాలు. కోట్ల రూపాయల వ్యాపారాలు. అందుకే మన వంటి వాళ్ళకు ఆధారం చూపించగల ప్రదేశం. ఆడవాళ్ళు బురఖాలో వుంటారుట. ఎవ్వరికి కనపడనీయరు. వాళ్ళ యిళ్ళల్లో పిల్లల్ని సాకడం వరకే అని ఇక్కడ రాసి వుంది. ఇల్లాగే ఇంకా ఎన్నో పనులకు ఎందరో పనివాళ్ళు వుంటారు. నా స్నేహితుడి వూరు నుండి

## గుడ్‌గాళ్ భూమిక!

భూమిక సినిమా తారగా బోల్డు సంపాదించుకుంది. అలాగే ఆమె (కాబోయే) భర్త భరత్ ఠాకుర్ కోటీశ్వరుడు. కానీ భూమికను మాత్రం చాలామంది మహా పిసినారి అంటుంటారు. అలా పిలుస్తున్నందుకు తనేం బాధ పడనంటోంది భూమిక. ఎందుకంటే- తను ఎంత డబ్బు సంపాదించుకున్నా, తను ఓ సాధారణ వనితలాగే వుండాలని కోరుకుంటుందిట భూమిక. పార్టీలనీ, పబ్బులనీ, క్లబ్బులనీ..ఇలా ఆర్భాటంగా వెళ్లడం, తెగ ఖర్చుపెట్టడం లాంటివి నచ్చదట. అందుకనే తనని అలా అనుకుంటారు కాబోలు అంటుంది భూమిక.

చాలామందిని గల్ఫ్ పంపించాడు. వాళ్ళు అక్కడ నుండి పంపిన డబ్బుతో యిక్కడ వాళ్ళ యింటివాళ్ళు ఇళ్ళు కట్టుకుని, అప్పులు తీర్చుకుని, పిల్లల చదువు సంధ్యలు పూర్తి చేసుకున్నారు. కొందరు పిల్లల పెళ్ళిళ్ళు కూడా అయిందనిపించారు. వెళ్ళిన వాళ్ళల్లో కొందరు డబ్బుతో తిరిగొచ్చారు కూడా. కిందటి నెల లోనే పక్కవూళ్ళో వెంకటాద్రి గల్ఫ్ డబ్బుతో పిల్ల పెళ్ళి ఘనంగా చేశాడు. అంతా భార్య పంపిన డబ్బు తోనే" రమణ చెప్తూనే వున్నాడు.

"ఏదో నాలుగైదేళ్ళు కళ్ళు మూసుకుంటే జరిగి పోతాయి, కాలం యిట్టే గడిచిపోతుంది. మరి, డబ్బు ఎక్కువ మొత్తంలో కావాలంటే ఈ విధంగా ఆడవాళ్ళను పంపించక తప్పదు. కష్టమైనా తప్పదు మరి! ఐదు సంవత్సరాలు ఆగితే వెళ్ళిన మనిషి తిరిగి వస్తుంది" వేదాంతం మిళితం చేసి చెప్తున్న రమణ. అక్కడ మనుషుల ఆశలకు రెక్కలు తొడిగాడు.

ప్రశ్నలు వేద్దామనుకున్న వారి మనసుల్లోనే మిగిలిపోతున్నాయి.

అందరికి కళ్ళెదుట 'డబ్బు మాత్రమే' కనబడుతూంది.

"ఎవరెంట పెట్టుకు వెళ్తారు వీళ్ళని" అడిగాడొకరు.

"ఆ.. పంపిన పిల్లల అజలేదుగాని, ఆడాళ్ళనెలా పంపుతారు?" ధైర్యం చేసి ప్రశ్నించాడు నర్సయ్య.

"పిల్లలెక్కడకెళతారు, తిరిగి వస్తారు. నేను పంపించడమేగాని, వాళ్ళ చుట్టూ తిరగ్గలనా! అయినా ఠంచనుగా నెలనెలా డబ్బు ముడుతూనే వుందిగా, వీళ్ళనడుగు డబ్బు ముట్టిందో లేదో!" గట్టిగా అరచినట్లు సమాధానమిచ్చాడు రమణ.

"ఆడి మాటకేంలేవయ్యా! తాగుబోతువాగుడు, ముందు మా యింటి ఆడకూతుళ్ళను పంపేదెట్లా!" శివయ్య ప్రశ్న అక్కడ చేరిన వాళ్ళ ఆశలకు సమాధానం మాత్రమే.

ఎకరం భూమి సాగుచేసి రాత్రనక, పగలనక కష్టపడితే చేతికొచ్చింది కొద్దిమాత్రం సొమ్మే. ఖర్చులన్నీ పోతే మిగిలేది శూన్యమే. 'అమ్మో! నెల నెలా ఐదువేలంటే, కష్టాలన్నీ తీరిపోయినట్లే' అక్కడ అందరి ఆలోచనలు డబ్బు దగ్గరే ఆగిపోతున్నాయి.

"ఆలోచనలు, అభ్యంతరాలు లేకపోతే ఆడోళ్ళను పంపేదెలాగో చెప్తాను. ముందుగా పాస్‌పోర్టు, అంటే విదేశీ ప్రయాణం చెయ్యాలంటే గుర్తింపుకార్డులాంటిది కావాలి. అది పద్ధతి ప్రకారం చెయ్యాలి. ఇంకో ముఖ్యమైన విషయం. అక్కడకు వెళ్ళేవారికి 25, 30లోపే వయస్సుండాలి. అది వాళ్ళ కండిషన్. ఐదు సంవత్సరాల కాంట్రాక్టుకు వప్పుకొని సంతకంగానీ, వేలుముద్రగాని చేసి పంపించాలి. అంటే పనికాలం ఐదు సంవత్సరాలు వాళ్ళకి నచ్చితే మరొక ఐదు సంవత్సరాలు పెంచుతారు. అయినా కాగితాలు, పాస్‌పోర్టు, సంతకాలు నేను చూసుకుంటాను. ప్రస్తుతానికి ఊరికి ఐదుగురిని పంపుదాము. టిక్కెట్టు తెప్పించి విమానం ఎక్కేదాకా పూచీనాదే. కాని, ముందుగా తలకొక వెయ్యి రూపాయలు పెట్టుబడి పెట్టుకోవాలి" నిదానంగా చెప్పాడు రమణ.

"వెయ్యి రూపాయలే?" నోరు వెళ్ళబెట్టాడు వెంకన్న.

"టిక్కెట్టుతోపాటు ఏడ్వాన్సు డబ్బు పంపుతారులే, అప్పుడు సర్దుకోవచ్చు" భరోసా ఇచ్చాడు.

"అమ్మో ఐదేళ్ళే. నాకు చంటోడున్నాడు, వాడిని సాకడం నా తరం కాదు" వీరయ్య వెనక్కు తగ్గాడు.

అప్పటికే ఊరి పెద్ద ఎవరెవర్ని పంపాలో నిర్ణయించేశాడు. వీరిగాడి భార్యను కూడా ఆ లిస్టులో చేర్చాడు. వయస్సు, ఆరోగ్యం, రూపురేఖల్నిబట్టి సుమారుగా నిర్ణయాలు జరిగాయి.

"నాకు డబ్బు వద్దులే బాబయ్యా! నా భార్యంటే నాకు ఎంతో యిష్టం. నాలుగైదేళ్లు దానిని చూడకుండా వుండలేనయ్యా. నాకు ఇద్దరు పిల్లలు, పాలు తాగేటోళ్ళు, బెంగెట్టుకుంటారు తల్లికోసం" వీరిగాడు తన గోడు వినిపించాడు.

సాంబయ్యకి రెండేళ్ళే అయింది పెళ్ళి జరిగి. ఇంకా ముచ్చట్లు తీరనే లేదు, పెద్దయ్య చేసిన లిస్టులో తన భార్య పేరుండడంతో పాలుపోవడం లేదు.

వీరిగాడి భార్య మల్లమ్మను పిలిపించారు.

"ఇందులో ఎవ్వరి బలవంతమూ లేదు, స్వచ్ఛందంగా వాళ్ళు వప్పుకుంటేనే పంపుదాము, లేకపోతే ఇంకొకళ్ళను చూడొచ్చు" చాలా తేలిగ్గా చెప్పాడు రమణ.

మల్లమ్మకు సంగతంతా వివరించాడు. తన ప్రమేయం లేకుండానే తన విదేశీ ప్రయాణం నిర్ణయమైపోయింది.

మల్లమ్మ ఆలోచనలో పడింది. డబ్బుకోసం తాము పడే కష్టాలు ఒక్కొక్కటి గుర్తుకు వస్తున్నాయి. చింకి గుడ్డలతో, చాలీచాలని బ్రతుకు దుర్భరంగా వుంది. వీరిగాడంటే, పిల్లలంటే ప్రేమ వున్నా డబ్బు వచ్చే మార్గం వదిలేస్తే ఇంక తమ పరిస్థితి మెరుగవ్వదు. ఏదో కొంతకాలం కష్టపడితే పిల్లల్ని చదివించుకోగలదు. మంచి ఇల్లు, మెరుగైన జీవితం రాగలదు. మల్లమ్మ వెళ్ళేందుకే నిర్ణయించుకుంది.

వీరిగాడి దగ్గరకొచ్చింది "ఒప్పుకుందామయ్యా! ఎంత కష్టపడితే

## పెళ్లయితే ఏంటి?

పెళ్లయి తిరిగి సినిమాల్లో నటిస్తున్న సిమ్రాన్- హీరోయిన్ వేషాలే వేస్తాననడంపై వ్యాఖ్యానిస్తూ- ఎన్నో రంగాల్లో మహిళలు పెళ్లయినా కూడా కంటిన్యూ అవుతున్నప్పుడు సినిమా హీరోయిన్లు మాత్రం ఎందుకు నటించకూడదు? అని ప్రశ్నిస్తుంది సిమ్రాన్. తనని అర్థం చేసుకుని ప్రోత్సహించే భర్త తనకి దొరికాడని, అలాంటప్పుడు తనకి నచ్చిన మంచి హీరోయిన్ వేషాలు వస్తుంటే నటించడంలో తన తప్పేం లేదు అని కూడా అంటోంది సిమ్రాన్.



మనం అంత డబ్బు సంపాదించగలం. నీకు ఓపిక తగ్గింది. పొలాలు వుప్పదేరి వున్నాయి. పిల్లల్ని వెంకవ్వకు అప్పచెప్తాము. ఐదేళ్ళు ఎంతలో గడుస్తాయి" మెరుస్తున్న కళ్ళతో చెప్పింది మల్లమ్మ.

ఆ సమయంలో ఆమెకు పాలుతాగే పసివాడు కానీ, వచ్చీరాని మాటల్తో ముంగిట్లో తిరిగే మూడేళ్ల కూతురుగానీ గుర్తుకు రాలేదు. అంతా నోట్ల కట్టల ప్రపంచమే కళ్లముందు నిలిచి ధైర్యాన్ని నింపింది.

వీరిగాడు, సాంబయ్యలాంటివారు విధిలేక వప్పుకున్నారు. అందరూ నచ్చచెప్పడంతో ఆ వూరునుండి గల్ఫ్ పంపేందుకు పేర్లు నిర్ణయమైపోయాయి.

అప్పటికప్పుడు రమణ, ఆ ఐదుగురు ఆడవాళ్ళని పిలిపించాడు. తెల్ల కాగితాలమీద వాళ్ళందరితో వేలు ముద్రలేయించాడు. ఎవ్వరికి సంతకం చేసే అక్షర జ్ఞానం లేదు. అందుకే వేలిముద్రలతో పని పూర్తి చేశాడు. అప్పటికప్పుడు ఫోటోగ్రాఫర్‌ని పిలిపించాడు. కాస్తంత తలదువ్వుకుని, ఆ ఐదుగురు ఆడోళ్లకి ఫోటోలు తీశాడు. పాస్‌పోర్టు సైజు ఫోటోలు అందించాడు ఫోటోగ్రాఫర్.

"కాగితాలు, టిక్కెట్లు ఇంకా ఎన్నో పనులు నా ముందున్నాయి. విదేశాలకు విమాన ప్రయాణం అంటే మాటలు కాదు. ఏదో మీరంటే వున్న అభిమానం, నాగరాజు పరిచయంతో ఈ పనులు చేస్తున్నాను. మళ్ళీ పదిహేను రోజుల్లో వస్తాను. ఎంతో కొంత అడ్వాన్సు వచ్చే మార్గం కూడా చూస్తాను" రమణ చాలా అలసటగా వున్న ముఖంతో కనిపించాడు అక్కడ జనానికి. నాగరాజు ఎంతో కొంత ఉపాధి చూపించే దేవుడే అనిపించాడు వాళ్ళకి.



గుండెల్లో ఏదో దిగులు, మరేదో ఉత్సాహంతో మల్లమ్మ పది, పదిహేను రోజులుగా భోజనమే మానేసింది.

ఆయాసంతో వూపిరి సలపని పని, వీరిగాడి ఎడబాటు ఎల్లా భరించగలదు. మంచితనమే వీరిగాడి ఆస్తి, ఏమీ తెలియని పసి మనసు అతనిది. పాలు వదలని పసిపిల్లాడిని సాకేదెవరు? ఈ అవకాశాన్ని కాలదన్నుకోలేని, ఆహ్వానించలేని పరిస్థితి. మల్లమ్మలాగే మిగిలిన వాళ్ళు సతమతమవుతున్నారు.

ఏది ఏమైనా అక్కడ ఆడవాళ్ళల్లో ఏ మూలో ఆత్మవిశ్వాసం ఏర్పడుతూంది. తమకూ సంపాదించగల శక్తి వుందని, అవకాశాలు వున్నాయి అనే ధైర్యమే వాళ్ళల్లో ఆత్మవిశ్వాసం నింపుతూంది.

రమణ పదిహేను రోజుల తరువాత రానే వచ్చాడు. చేతుల్లో పాస్‌పోర్టు పుస్తకాలు రంగు, రంగుల అట్టలతో మెరుస్తున్నాయి. గ్రామమంతా రమణ రాక గురించి కబుర్లు తెలిశాయి. ఒక్కొక్కళ్ళుగా అందరూ అతని దగ్గరకు చేరారు.

మల్లమ్మ కూడా వున్నదాంట్లో మంచి చీర కట్టుకుని వచ్చింది. చంటి బిడ్డను చంకనేసుకుంది.

"ఏమిటి మల్లమ్మా, పిల్లాడిని నీ దగ్గర అలవాటు తగ్గించాలి. అక్కడకు నీ కొడుకును తీసుకెళ్లనీరు. అర్థమైందా? ఇదిగో పుస్తకం. ఇది మన గవర్నమెంటు వాళ్లు నిన్ను ఆ దేశానికి వెళ్లెందుకు అనుమతి పత్రం. ఇందులో ఉన్న కాగితాలు నీకు, అక్కడి నుండి వచ్చిన టిక్కెట్టు, విమానం ఎక్కడమంటే మాటలు కాదు. వేల రూపాయలతో పని. అంతా మీ బాగుకోసం నేనే పెట్టుబడి పెట్టాను. ఈ కాగితాలు నా దగ్గరే వుంచుతాను. ప్రయాణంరోజు చేతిలో పెడతాను. వెళ్ళే వాళ్ళు ఐదుగురూ కాస్తంత నాజూకు నేర్చుకోవాలి. ఇక్కడున్నట్టు అక్కడ వుండదు కదా!" ఎంతో చక్కటి అభినయం ఆ మాటల్లో. రమణ పంథా చాలా ప్రత్యేకం. అతనేం మాట్లాడినా వినేవాళ్లు నోరెళ్ళబెట్టాల్సిందే.

నాగరాజు మాటల్లోనే అందుకున్నాడు "మరి, ఖర్చులకు డబ్బు ఇప్పిస్తానన్నావు కదా!"

"అవును, ఖర్చులకు తలకొక వెయ్యి రూపాయలు తెప్పించాను. ఇదిగో, డబ్బు" వెయ్యి రూపాయల నోట్లు అందరికి పంచాడు. జేబులో ఇంకొంత మొత్తం నాగరాజు స్వంతం అవుతుంది.

నోరెళ్ళపెట్టి వినడమే కాని ప్రశ్నించే ఆలోచన లేని మనుషులు వారు. విమానం, ఆకాశంలో ఎగురుతుండగా చూడడమే గగనమైన విషయం వారికి. ఆ మనుష్యులకు విమానం టిక్కెట్టు, వెయ్యి రూపాయల డబ్బు మనస్సులనిండా ఆక్రమించేసుకున్నాయి.

"మంచి బట్టలు సర్దుకుని వచ్చే శుక్రవారం సిద్ధంగా వుండండి. మరొక్క విషయం సాయంత్రం టౌన్‌లో డాక్టర్‌గారి దగ్గరకెళ్తే పరీక్ష చేసి సర్టిఫికెట్లు ఇస్తారు. నాగరాజు ఆ పని చూసుకుంటాడు" ఎన్నో సూచనలు చేస్తూన్నా అందరిని ఆశ్చర్యపరిచే విషయాలు అవి.

"ఎందరు రావాలి బాబూ విమానం కాడికి" వినయంగా అడిగాడు వీరిగాడు.

"నేనున్నాను కదయ్యా, వెంటబెట్టుకుని తీసుకెళ్ళి విమానం ఎక్కించి, మీకు కబురుచేస్తాను. ఎవ్వరూ రానక్కరలేదు" చాలా తేలిగ్గా చెప్పాడు రమణ.

"అక్కడికి వెళ్ళాక వాళ్లు చూసుకుంటారు. మంచి పనితనంతో వాళ్ళని మెప్పించాలి" అక్కడ ఎవ్వరు ప్రశ్నించినా సమాధానాలు చెప్తూ సంశయ నివృత్తి చేస్తూన్నాడు రమణ.

"అవున్లే, మేమెక్కడికి రాగలము. చాలా డబ్బు కూడా ఖర్చు అవుతుంది. మాకేం తెలుసు కనుక" నిర్వేదంగా అన్నాడు వీరిగాడు. రమణతో కలిసి నాగ

## ఐశ్వర్యకి అసలైన అభిమాని!

పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ అవడం అనే విషయంపై నిర్ణయాన్ని ఐశ్వర్యకే వదిలేస్తున్నాను అంటున్నాడు అభిషేక్ బచ్చన్. పెళ్లయ్యాక ఐశ్వర్యారాయ్ సినిమాలకు గుడ్‌బై చెప్పేస్తుందని అంతా భావించారు. కానీ ఆమె ఒకటొకటిగా కొత్త సినిమాల్ని అంగీకరించడం చూసిన వాళ్ల సందేహాలు అభిషేక్ గ్రహించినట్టున్నాడు అందుకే అలా అన్నాడు. అసలు తను ఐశ్వర్యకి పెద్ద ఫాన్ అంటున్నాడు. అలాంటి మంచి నటి తన ఇష్టం వచ్చినంత కాలం నటించి వద్దు అనుకున్నప్పుడే మానేయడం బెటర్- అందుకే ఆమె కెరీర్ విషయంలో అభిషేక్ జోక్యం చేసుకోడట.

రాజు నిష్క్రమించాడు.

"ఇంకొక్క వారమే వుందయ్యా" గుండె దిగులుతో అంది మల్లమ్మ. పాలు మాన్పించే ప్రయత్నంలో పిల్లాడు తల్లడి ల్లుతున్నాడు. ఎద పిల్లకు జ్వరంతో వళ్ళు మసులుతుంది.

"అవునే మల్లమ్మా! నేనెలా సాకేదే వీళ్ళని" కళ్ళనిండా నీళ్ళతో వీరిగాడు వాలకం పిచ్చోడి మాదిరిగా వుంది.

పిల్లలకు అన్నం కలిపి ముద్దలు పెడు తూంటే చెయ్యి వణుకుతోంది మల్ల మ్మకు.

ఒక్కోసారి అనిపిస్తూంది. ఈ వేద నంతా కొనితెచ్చుకున్నట్లుంది అని.

"అమ్మా! నువ్వెళితే మేమూ వస్తాము" చిట్టితల్లి ప్రశ్నలతో దుఃఖం ఉబికి వస్తూంది మల్లమ్మకు.

వున్న బట్టల్లోంచి మంచివి ఏరుకుంది. ఉతికి చెంబుతో ఇస్త్రీ చేసుకుంది. నాజూకు కోసం పౌడరు కొనుక్కుంది.

చెప్పులు, కొత్త గాజులు, ముస్తాబు చూస్తే వీరిగా డికి కాస్తంత కోపం, దుఃఖం వస్తున్నాయి.

దూరదేశం వెళ్తున్న యింటి ఆడాళ్ల పట్ల అందరికి బెంగగానే వుంది. ఒకళ్ళతో మరొ కళ్ళు మనస్సు విప్పి చెప్పుకునే అమాయ కత్వం వాళ్ళ ఎడబాటు భరించలేకుండా వుంది. కానీ పిల్లలను, యింటి ఆడాళ్ళను దూరం చేసుకోవడం తప్పనిసరైన పరిస్థి తితో, అక్కడొక నిశ్శబ్ద వాతావరణం ఏర్ప డుతూంది.


మనస్సులో తెచ్చిపెట్టుకున్న వుత్సాహం, రాబోయే డబ్బుతో జీవిత సౌధా లకు ప్రణాళికలు వేస్తూన్న రమణ, నాగరా జులాంటి మనుష్యుల నీడన కొత్త ఆశలు వాళ్ళ మనస్సులో ప్రవేశించి, ఉన్నచోట నిలువ నీయడంలేదు. బాంధవ్యాలు, బంధనాలకు తలొ గ్గని స్థైర్యాన్ని అందిస్తున్నాయి.

దూరపు చుట్టం సావిత్రికి పిల్లల బాధ్యత అప్ప గించింది. వీరిగాడికి ఎన్నో జాగ్రత్తలు, సూచనలు చెప్తూనే వుంది మల్లమ్మ.

"ఆరోగ్యం జాగ్రత్తయ్యా! దిగులు పడ మాకు, నాలుగేళ్ళల్లో కాస్తంత కూడబెట్టి, టౌను కెళ్లి ఇల్లు కట్టుకుందాము, పిల్లల్ని బాగా చూసు కుందాము" అంటూ సముదాయిస్తూంది.

వినీ విననట్లు వీరిగాడు 'ఊ.. ఊ..' అంటూ తలూపుతూ వున్నా, ఏదో నిస్సత్తువ మనసునావ రించి వుంది. మల్లమ్మ తన దగ్గరున్న డబ్బు సావి త్రికి ఇచ్చింది పిల్లల ఖర్చులకోసమని.

సావిత్రి కొంత ధైర్యం చెప్పినా మన స్సుకు అంటని పరిస్థితి అది.




వీరిగాడికి చేపల పులుసుతో కొసరి కొసరి తిని పించింది మల్లమ్మ.

శుక్రవారం రానే వచ్చింది. ఉదయం నుండి కన్నీళ్ళతో కళ్ళు మసకబారి వున్నాయి.

సరిగ్గా పది గంట లకు రమణ వచ్చాడు. వస్తూనే ఒకటే తొందరపెట్టి ప్రయాణం చేయించాడు. కాలి నడకన దగ్గరలో వున్న రైలు స్టేషనుకు చేతి బ్యాగుతో బయల్దేరారు పల్లె పడుచులు. గుండె నిండా దిగులుతో మసకబారిన కళ్ల నుండి కన్నీళ్ళు తుడుచుకుంటూ, వూరుకాని వూరు, దేశం కాని దేశంకు జీవనోపాధి వెతుక్కుంటూ, కసాయి వెంట నడిచే మేకపిల్ల మాదిరి బయల్దే రారు. అందరూ వూరు చివరదాకా వచ్చి వీడ్కోలు చెప్పారు.

అండగా వుండే భర్తకు దూరంగా, కన్నపిల్లలను గాలికి వదిలి భాష, చదువు నిమిత్తం వృత్తిని స్వీకరించేం దుకు మల్లమ్మలాంటివారు నడుం కట్టి కొత్త చరిత్రకు సాక్ష్యాలుగా మారారు. జీవనోపాధి వెతుక్కుంటూ బయల్దేరిన కార్మిక మహిళ ఆలోచనల్లో దుబాయి డబ్బు కొండంతై కూర్చుంది. చిట్టిపొట్టి నడకలతో చంటి బిడ్డలు అమ్మలకోసం ఎదురుచూస్తూనే వున్నారు.

వేటగాడి చూపులతో రమణ, వెతుకుతూనే వుంటున్నాడు. అమాయక బడుగుజీవులు డబ్బు ఆశతో వాళ్ళకి చిక్కుతూనే వుంటు న్నారు. కుటుంబ జీవితం చిన్నాభిన్న మైనా, అక్కడ జీవనశైలి ఎరుగకపో యినా డబ్బు మమకారంతో బ్రతుకు వేట సాగిస్తూనే వుంటున్నారు. రమ ణలాంటివారికి సహకరించేందుకు నాగరాజులాంటివారు సిద్ధంగానే వుంటారు.

○

## రాణీ ఓ రాణీ!!

రాణీముఖర్జీ-అభిషేక్ బచ్చన్ జంటగా కొన్ని సినిమాల్లో నటించారు. ఒక స్టేజ్‌లో అయితే అభిషేక్-రాణి పెళ్లి చేసుకుం టారు అని కూడా అనుకున్నారు. అమితాబ్ కూడా రాణీ ముఖ ర్జీని తన ఇంటి కోడలిగా చేసుకోడానికి సుముఖత చూపించా డని కూడా వార్తలు వచ్చాయి. అవన్నీ గతం. ఆ గతాన్ని బేస్ చేసుకునే కాబోలు ఇకపై అభిషేక్-రాణి కలిసి నటించరు అనే టాక్ బాలీవుడ్‌లో బయల్దేరేసరికి వెంటనే అభిషేక్ రియాక్ట్ అయ్యాడు. 'మా మధ్య ఎలాంటి గొడవలూ లేవు. అవకాశం వస్తే మళ్లీ కలిసి నటిస్తాం' అంటున్నాడు. ఈ సంగతి గురించి రాణి నుంచి మాత్రం ఎలాంటి కామెంట్లూ రాలేదు.

